E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 07-06-2025 (వారం) శనివారం

హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




దేశంలో 5 వేలు దాటిన కొవిడ్ కేసులు.. 55 మరణాలు » 3లో

ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. వడ్డీ రేట్లు 0.50% తగ్గింపు » 4లో



మేం అనుకున్నట్టుగా జరగలేదు.. కానీ!: ప్రీతిజింటా ఎమోషనల్ పోస్ట్ » 6లో



కుమారుడి పెళ్లి ఫోటోలు షేర్ చేసిన నాగార్జున » 5లో



ఆర్‌బీఐ ఊరట.. హోమ్‌లోన్ భారం తగ్గనుంది ఇలా..! » 4లో



## చినాబ్‌పై చికుబుకు.. ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ



**ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జ్ చినాబ్ వంతెనను నేడు ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు.**

ఈ కబురు: శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెన ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్‌ధా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్‌ధాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్‌ధాశ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి) ను కూడా ప్రారంభించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్‌ధాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు. తరువాయి 2లో

# తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం

- తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా కర్తవ్యం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం
- తిరుమల తరహాలో యాదగిరిగుట్టకు బోర్డు
- బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం చట్టం తెచ్చాం
- మహిళలను కోటీశ్వరులను చేసేలా ప్రణాళిక
- బీఆర్‌ఎస్ కాదు.. అది భారత దెయ్యాల పార్టీ
- దెయ్యాలు ఉన్నాయన్న ఇంటిబిడ్డ ప్రశ్నకు ఆ నాయకుడు సమాధానం చెప్పట్లేదు
- ఒక్క నోటీసు ఇస్తేనే ఆగమాగం అయితుండు
- తిర్మలాపురం సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఆలేరు నియోజకవర్గంలో రూ. 1,051.45 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఈ కబురు, యాదాద్రి: కాంగ్రెస్ పార్టీకి పదేళ్లు పాలించే అధికారం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణను అన్నివిధాలా అభివృద్ధి చేసి తీరుతామని ఆయన చెప్పారు. 'బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని పడగొడతానని ఆనాడు తొడగొట్టి చెప్పి పట్టు పట్టినం.. పడగొట్టినం. ఇవాళ ముఖ్యమంత్రిగా మీ ముందున్నా. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా కర్తవ్యం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో రూ. 1,051.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రధానంగా రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, రూ. 183 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపనతోపాటు మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన తిర్మలాపురంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కులగణన ద్వారా బీసీల లెక్క తేల్చి 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కులగణన చేసే అనివార్యతను కల్పించామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి దశాబ్దాల కలను నెరవేర్చామని చెప్పారు. మోత్కుపల్లి నర్సింహులు లాంటి సీనియర్ నేత ఎస్సీ వర్గీకరణపై తనను అభినందించారని సీఎం చెప్పారు. తరువాయి 2లో



## బాబుకు సీఎం రేవంత్ రెడ్డి దాసోహం



ఈ కబురు: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు దాసోహమయ్యారని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన తెలంగాణ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. » 3లో

## కాళేశ్వరానికి బాస్ కేసీఆరే..



**కాళేశ్వరం కమిషన్: 40 నిమిషాలు.. ఈటలకు 19 ప్రశ్నలు**

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ తన విచారణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, ఆ నివేదికతో అసలు దోషులెవరో బయటపెట్టాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు."తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం. పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నాను. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పని చేశా. రీ డిజైన్ కోసం కేసీఆర్ వేసిన సబ్ కమిటీలో మేం ఉన్నాం. 2016లో తుమ్మడిహట్టి అంచనా రూ.16,500 కోట్లు. ఆ తర్వాత 2015లో ఆ అంచనా రూ.38 వేల కోట్లకు పెరిగింది....తుమ్మడిహట్టిపై మహారాష్ట్ర అభ్యంతరం తెలిపింది. తుమ్మడిహట్టితో నీటి అవసరాలు తీరవని రిపోర్టులు వచ్చాయి. మూడు బ్యారేజి రిపోర్ట్, టెక్నికల్ కమిటీ ఆధ్వర్యంలో బ్యారేజీలు కట్టారు. సబ్ కమిటీ, టెక్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొదటి రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయ్యింది. అయితే..రైతుల డిమాండ్ మేరకు రూ. 82వేల కోట్లకు పోయింది. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని నన్ను అడిగారు. కాళేశ్వరం కార్పొరేషన్‌కి ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పాను.

తలపై తుపాకీ పెట్టిన నేను చెప్పింది ఇదే..! .. మా బతుకు నిబద్ధతో ఉంది. నేనేమీ చేయలేదు. నాకేమీ తెలియదు. అంతా వాళ్లే చేశారు. కేసీఆర్, హరీష్ రావు ఆ ఇద్దరి దగ్గరే సమాచారం అంతా ఉంది. ఏం జరిగినా ఇరిగేషన్ శాఖకే సంబంధం ఉంటుంది. ఫైనాన్స్ శాఖకు అన్ని వివరాలు తెలియవు. ప్రాజెక్ట్ రీ డిజైన్ కోసం కేసీఆర్ సబ్ కమిటీ వేశారు. అందులో మేం(హరీష్, తుమ్మల పేర్లు) ఉన్నాం. నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేసినంత మాత్రాన నాకేమీ కాదు. తరువాయి 2లో

## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు



ఈ కబురు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. శుక్రవారం సుప్రీంకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. గతంలో సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ అవినీతి ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రూ.25 వేల కోట్లు కమీషన్ తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తరువాయి 2లో

## ఇరిగేషన్ అంటే జేబులు నింపుకోవడం కాదు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఈ కబురు : ఇరిగేషన్ శాఖ అంటే జేబులో నింపుకోవడం కాదని, గత ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు, డిండి, మూసీ, కృష్ణ లెఫ్ట్ కెనాల్ పనులు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. భూనాదిగాని, పిల్లాయపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతి రైతు మూసీ సుందరికీకరణకు మద్దతు పలకాలన్నారు. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం ఊరించిన గంధమల్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందన్నారు. ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా 1.4 టీఎంసీలతో 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావుకు నచ్చడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన గంధమల్ల రిజర్వాయర్ ను నీటితో నింపుతామన్నారు.

డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కనీసం నీటి సోర్స్ గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ 1800 కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. ఎస్ఎల్బీసీలో దురదృష్టవశాత్తు ఒక ప్రమాదం జరిగిందని, జరగడం బాధాకరమన్నారు. ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడుతూ ఎస్ ఎల్ బి సి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్లంపల్లికి నీరు పెంచుతామని, గంధమల్ల కు నీటిని తీసుకువస్తావని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే ఒక రోజు వెయ్యి కోట్లకు పైగా పనులను శంకుస్థాపన చేసుకోవడం గర్వకారణం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 80% జనాభాకు సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 13 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సుమారు 11 వేల కోట్లు ఖర్చుపెట్టి దొడ్డు బియ్యం అందజేసిందని ఈ బియ్యం పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారాయని విమర్శించారు. తరువాయి 3లో

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. తెలంగాణకు చెందిన మావోయిస్టు నేత మృతి



నేషనల్ పార్క్ ప్రాంతంలో శుక్రవారం పోలీసు బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. » 2లో



## ట్రంప్‌తో మస్క్ కటీఫ్.. టెస్లాకు రూ.13 లక్షల కోట్ల నష్టం

**టెస్లా షేర్లు దారుణంగా పతనమయ్యాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది.**

ఈ కబురు,వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ బంధం దారుణంగా చెడింది. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. అధ్యక్షుడి పై బహిరంగంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అటు ట్రంప్ కూడా టెస్లా అధినేతకు గట్టిగానే వార్నింగ్ ఇస్తున్నారు. ఈ పరిణామాలు మస్క్ కంపెనీపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ సంస్థ షేర్లు దారుణంగా పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లు) సంపద ఆవిరైంది. మస్క్‌ట్రంప్ విబేధాల నేపథ్యంలో గురువారం నాటి ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం మేర కుంగాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం.

తన మద్దతు లేకుంటే 2024 అమెరికా ఎన్నికల్లో ట్రంప్, రిపబ్లికన్ పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని మస్క్ వ్యాఖ్యానించారు. అంతేనా.. సెక్స్ కుంభకోణంలో నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టెన్‌తో అధ్యక్షుడికి సంబంధాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను అభిశంసించాలని అన్నారు. దీనిపై ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన వ్యాపారాలకు ప్రభుత్వ కాంట్రాక్టులను రద్దు చేస్తానని హెచ్చరించారు. "మస్క్ అంత ప్రభావవంతమైన వ్యక్తి కాదు తరువాయి 3లో



నెలకు 2 క్యాబినెట్ భేటీలు.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం » 2లో

మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ బిగ్ అప్డేట్ » 2లో



మొదటి పేజీ తరువాయి

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. తెలంగాణకు చెందిన మావోయిస్టు నేత మృతి



**చత్తీస్‌గఢ్‌లో బీజాపూర్‌జిల్లాలో నేషనల్ పార్క్ ప్రాంతంలో శుక్రవారం పోలీసు బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.**

ఈ కబురు,చర్ల: చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌జిల్లాలో నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందారు. అతడి స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచరా. భాస్కర్‌పై రూ. 25లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలిలో ఏకే-47ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

మొదటి పేజీ తరువాయి

## నెలకు 2 క్యాబినెట్ భేటీలు.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.**

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి భేటీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విధాన నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించేందుకు ఈమేరకు చర్యలు తీసుకున్నారు. ప్రతి నెల మొదటి, మూడో శనివారం క్యాబినెట్ భేటీ జరగనుంది.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం



శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో రూ. 1,051.45కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రధానంగా రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, రూ. 183 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపనతోపాటు మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన తిర్మలాపురంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

దేశంలో ఎవరూ చేయని విధంగా కులగణన ద్వారా బీసీల లెక్క తేల్చి 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కులగణన చేసే అనివార్యతను కల్పించామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి దశాబ్దాల కలను నెరవేర్చామని చెప్పారు. మోత్కుపల్లి నర్సింహులు లాంటి సీనియర్ నేత ఎస్సీ వర్గీకరణపై తనను అభినందించారని సీఎం చెప్పారు.

గత ప్రభుత్వం గంధమల్ల, మూసీ కాలువల ఆధునీకరణ, ఎస్ఎల్‌బీసీ, డిండి వంటి ఉమ్మడి నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని రేవంత్ నిలదీశారు. గంధమల్లకు నీళ్లు ఎలా ఇస్తారని కొందరు అడుగుతున్నారని.. నిధులిచ్చిన తమకు గంధమల్లకు నీళ్లు ఎలా ఇవ్వాలో తెలియదా? అని సీఎం బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. గోదావరి జలాలను అందించడానికి ఎస్సారెస్పీ, మిడ్ మానేరు కట్టింది కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాదా అని ఆయన అడిగారు.

లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలను కోటీశ్వరులను చేసే బృహత్తర కార్యక్రమం చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ. 21 వేల కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలల నిర్వహణను ఆడబిడ్డల చేతిలో పెట్టామన్నారు. ప్రజాపాలనలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రేవంత్ వివరించారు. తిరుమల తరహాలో త్వరలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

మేం మూసీ ప్రక్షాళన చేసుకోవద్దా?

'బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మూసీ ప్రక్షాళనకు అడ్డు పడుతున్నారు. గతేడాది నవంబర్ 8న పాదయాత్ర చేసి మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరతామని మాట ఇచ్చా. ఎవరు అడ్డుపడినా మూసీ నదిని పునరుజ్జీవం చేసి తీరుతాం. ప్రధాని మోదీ సబర్మతి, యమునా నదుల ప్రక్షాళన, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ గంగానది ప్రక్షాళన చేసుకోవచ్చుగానీ మేం మూసీ ప్రక్షాళన చేసుకోవద్దా?'అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.

వాసాలమర్రిని బాగుచేస్తా..

కేసీఆర్ ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు రోడ్డు వేసుకోవడానికి వాసాలమర్రి ప్రజలను మోసం చేశారని సీఎం రేవంత్ ఆరోపించారు. 'ఆనాడు వాసాలమర్రికి వచ్చి ఆకుల ఆగవ్వకు అల్లనేరేడు పండు ఇచ్చి ఆసుపత్రిపాలు చేసిండు. వాసాలమర్రిలో ఇళ్లు కూలగొట్టి శ్మశానంగా మార్చిండు. ఆయన ఆగం చేసినా వాసాలమర్రి గ్రామ పరిస్థితిని బాగు చేస్తా'అని సీఎం రేవంత్ చెప్పారు. ఇందుకోసం గ్రామ పరిస్థితిని అధ్యయనం చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి సూచించారు.

ఆలేరును అభివృద్ధి చేస్తా..

బలహీనవర్గాల బిడ్డ బీర్ల ఐలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆలేరు ప్రజలకు అండగా ఉంటానని సీఎం రేవంత్ అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అందరికీ మాట ఇస్తున్నా అని చెప్పారు. అడగకున్నా ఐలయ్యకు ప్రభుత్వ విప్ పదవి ఇచ్చానని సీఎం చెప్పారు.

దెయ్యాల రాష్ట్ర సమితిగా పిలవండి

బీఆర్ఎస్‌ను ఇకపై దెయ్యాల రాష్ట్ర సమితి (డీఆర్ఎస్)గా పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో దెయ్యాలు ఉన్నాయని ఆ ఇంటి బిడ్డనే బయట పెట్టినా ఆ దెయ్యాల నాయకుడు సమాధానం చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కొరివి దెయ్యాలను తెలంగాణ రాష్ట్రం పొలిమేరల వరకు తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఒక్క నోటీసు ఇస్తేనే ఆయన ఆగమాగం అయితుండు. కోర్టుకు వచ్చి జవాబు చెప్పాల్సింది పోయి విమర్శలు చేస్తుండు'అని విమర్శించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు లాంటి వ్యక్తులే కోర్టుకు హాజరయ్యారని రేవంత్ గుర్తుచేశారు.

ఉద్యోగులకు అండగా ఉంటాం..

రాష్ట్రంలో ఉన్న 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని సీఎం రేవంత్ చెప్పారు. గత ప్రభుత్వం విడతలవారీగా వేతనాలు ఇచ్చిందని.. కానీ ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంచన్‌గా జీతాలు ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు

రూ. వెయ్యి కోట్లకు శంకుస్థాపన చరిత్రాత్మకం: మంత్రి ఉత్తమ్

ఆలేరు నియోజకవర్గానికి రూ. వెయ్యి కోట్లు కేటాయించి శంకుస్థాపన చేయడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశ చరిత్రలోనే 80 శాతం జనానికి సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గత ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు ఖర్చు చేసి దొడ్డు బియ్యం ఇచ్చిందన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గంధమల్ల చెరువుకు జీవం పోసేందుకు రూ. 574.56కోట్లతో 1.4టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఎవరు అడ్డుపడినా గంధమల్ల రిజర్వాయర్‌ను పూర్తి చేసి 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి కోమటిరెడ్డి

పేదలందరికీ రూ. 5 లక్షల చొప్పున ఖర్చు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రూ. 210 కోట్లు ఖర్చు చేసి ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చేలా పైప్‌లైన్ పనులను ప్రారంభించామన్నారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో ఈ పైప్‌లైన్లను మూడు నెలల్లో పూర్తి చేసి భగీరథ నీళ్లు అందిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, సోనియా గాంధీ కలలు కన్న తెలంగాణాను, రాహుల్ గాంధీ ఆలోచనలను నిజం చేస్తున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కొనియాడారు.

ఆలేరు నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. కార్యక్రమంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, శంకర్‌నాయక్, శ్రీపాల్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు



ఈ కబురు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. శుక్రవారం సుప్రీంకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. గతంలో సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ అవినీతి ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రూ.25 వేల కోట్లు కమీషన్ తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఈ వ్యవహారంలో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పీఎస్‌లో ఆత్రం సుగుణ పరువునష్టం కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాగా తనపై నమోదైన కేసులను క్వాష్ చేయాల్సిందిగా ఆయన హైకోర్టులో పిటిషన్ వేయగా.. తీర్పు కేటీఆర్‌కు అనుకూలంగా ఇచ్చింది న్యాయస్థానం. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. వివరణ ఇవ్వాలంటూ కేటీఆర్‌కు నేడు దేశంలోని అత్యున్నత ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

### నేడు హైదరాబాద్‌కు కేటీఆర్

**గత నెల 27న విదేశీ పర్యటనకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

సాక్షి, హైదరాబాద్: గత నెల 27న విదేశీ పర్యటనకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. 'ఫార్ములా-ఈ'రేస్‌కు సంబంధించి మే 28న విచారణకు రావాల్సిందిగా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వగా, తాను విదేశీ పర్యటన అనంతరం హాజరవుతానంటూ ఆయన లేఖ రాసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఈ నెల మూడో వారంలో కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యే అవకాశమున్నట్లు తెలిసింది. కాగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అస్వస్థతకు గురైన నేపథ్యంలో కేటీఆర్ తన అమెరికా పర్యటనను కుదించుకున్నారు. ఆయన భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం బయల్దేరతారు. గోపీనాథ్ కుటుంబసభ్యులతో పాటు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు.

మొదటి పేజీ తరువాయి

# మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ బిగ్ అప్డేట్



ఈ కబురు: తెలంగాణ పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ ఈ జూన్ నెలలోనే పూర్తయ్యే అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌తెలిపారు. రాష్ట్రంలో మెజార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదు. వాళ్ల పనితీరును బేరీజు వేసుకోవాలన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశం మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. మచ్చలేని వ్యక్తి మీనాక్షి నటరాజన్ మన రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌గా రావడం శుభ సూచకం అన్నారు. నేతలంతా పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అధికారంలో ఉన్నపుడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తే పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరగాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఉచిత బస్సు నుంచి సన్న బియ్యం వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. కార్యకర్తలలోని నిరాశను తొలగించేందుకు సమన్వయం చేయాలని సూచించారు. ఉద్యోగాలు, వైద్యం, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరుకు తగిన ప్రచారం రావడం లేదు అన్నారు.

ఈ నెలలోనే పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉందన్నారు. కొంత మంది ఎమ్మెల్యేలు తమ పనితీరును సమీక్షించుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాల కోసం ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు. శాస్త్రీయంగా కులసర్వే చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తున్నామన్ని పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# చినాబ్‌పై చికుబుకు.. ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ



అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్‌ఢాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్‌ఢా-శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపూర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్‌ఢాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.

చినాబ్ వంతెన ప్రత్యేకతలివీ..

రైలు మార్గం ద్వారా కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

మొదటి పేజీ తరువాయి

# కాళేశ్వరానికి బాస్ కేసీఆరే..



మూడు బ్యారేజీల వ్యయం రూ. 10వేల కోట్ల లూపే ఉండొచ్చు. ప్రభుత్వం విచారణ కమిషన్ రిపోర్టులను బయటపెట్టాలి. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలి. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం బయటపెట్టాలి. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ప్రభుత్వానిది. ఆ నిర్ణయం తీసుకుంది కేసీఆర్... ఆయనే బాస్. కొన్ని వందలసార్లు తన మానస పుత్రిక అని చెప్పారు '' అని ఈటల మీడియా చిట్‌చాట్‌లో అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ ముగిసింది. శుక్రవారం ఉదయం ఆర్కే భవన్‌లో జరిగిన ఓపెన్ కోర్టులో ఈటలను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మొత్తం 40 నిమిషాల్లో 19 ప్రశ్నలను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఈటలకు వేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆయన మంత్రి (ఆర్థిక శాఖ)గా పని చేసిన సంగతి తెలిసిందే. దీంతో గతంలో నిర్వర్తించిన బాధ్యతల ఆధారంగా ఈటలపై కమిషన్ ఈ ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. కమిషన్ ముందు 113వ సాక్షిగా హాజరైన వ్యక్తి ఈటల రాజేందర్. తొలుత.. ఓపెన్ కోర్టులో ఈటల రాజేందర్‌తో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. బ్యారేజీ నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌లపైనే కమిషన్ ఆయన్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

ఆర్థిక మంత్రిగా ఎంతకాలం పనిచేశారు?: కాళేశ్వరం కమిషన్

మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం చేయాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారు?: కాళేశ్వరం కమిషన్

టెక్నికల్ టీం రిపోర్టుల ఆధారంగా సబ్ కమిటీ నిర్ణయం మేరకు.. కేబినెట్ నిర్ణయం తీసుకుంది: ఈటల

కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టాం: ఈటల

కేంద్ర జలసంఘం, మహారాష్ట్ర నుంచి అభ్యంతరాలతో తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చాం: ఈటల

మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించాం: ఈటల

మూడు బ్యారేజీలు ఎవరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నారు?: కాళేశ్వరం కమిషన్

కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. తర్వాతే నిర్మాణం జరిగింది: ఈటల

రీ డిజైన్ చేయాలని ఎవరు ఆదేశించారు?: కాళేశ్వరం కమిషన్

మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో సీఎం కేసీఆర్ సబ్ కమిటీ వేశారు: ఈటల

హరీష్ రావు చైర్మన్‌గా.. సబ్ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నాం: ఈటల

ఎక్స్పర్ట్ కమిటీ, టెక్నికల్ కమిటీ, సబ్ కమిటీ నిర్ణయం మేరకు రీ డిజైన్ జరిగింది: ఈటల

రీ డిజైన్ చేయడానికి సబ్ కమిటీ సంతకం చేసిందా? : కాళేశ్వరం కమిషన్

రీ డిజైన్ కోసం సబ్ కమిటీ సంతకం చేసింది: : ఈటల

బ్యారేజీ నిర్మాణ ప్రదేశాలు ఎందుకు మార్చారు?: కాళేశ్వరం కమిషన్

టెక్నికల్ డిటైల్స్ మీద మాకు అవగాహన ఉండదు.. అంతా నిపుణులే చూసుకున్నారు: ఈటల

నిర్మాణ వ్యయం ఎంత అయ్యింది?: కాళేశ్వరం కమిషన్

తొలుత రూ. 63 వేల కోట్లతో అనుకున్నాం. తర్వాత అది రూ.83 వేల కోట్లకు పెరిగింది. ఇప్పుడు ఎంత ఖర్చు అయ్యిందో నాకు తెలియదు: ఈటల

బ్యారేజీ నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా?: కాళేశ్వరం కమిషన్

ఫైనాన్స్ ఖాశాఖకు అన్ని వివరాలు తెలియవు. ఏం జరిగినా ఇరిగేషన్ శాఖకే తెలిసి ఉంటుంది. ఆ శాఖ ఆధ్వర్యంలోనే అన్నీ జరిగాయి: ఈటల

ఇలా మొత్తం 19 ప్రశ్నలు వేసింది. ''నేనేం చేయలేదు. నాకేమీ తెలియదు. అంతా వాళ్లే చేశారు. వాళ్లకే అన్నీ తెలుసు'' అని నాటి ఇరిగేషన్ శాఖను ప్రస్తావిస్తూ ఆయన వివరణ ఇచ్చుకున్నారు. ఈ క్రమంలో తన దగ్గర ఉన్న ఆధారాలను ఈటల కమిషన్‌కు చూపించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పని చేసిన అధికారులను మాత్రమే ఇప్పటిదాకా విచారించింది జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని కమిషన్. ఇక ఇప్పుడు రాజకీయ నేతల వంతు వచ్చింది. ఈ మేరకు.. ఈటలను తొలుత విచారించింది. మరోవైపు.. ఈ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకూ కమిషన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జూన్ 5వ తేదీన జరగాల్సిన కేసీఆర్ విచారణ ఆయన విజ్ఞప్తి మేరకు 11వ తేదీకి వాయిదా పడింది. జూన్ 9వ తేదీన హరీష్ రావు కమిషన్ ముందు హాజరు కానున్నారు.

# ఇరిగేషన్ అంటే జేబులు నింపుకోవడం కాదు



ఈ కబురు : ఇరిగేషన్ శాఖ అంటే జేబులో నింపుకోవడం కాదని, గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు, డిండి, మూసీ, కృష్ణ లెఫ్ట్ కెనాల్ పనులు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. భూనాదిగాని, పిల్లాయపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతి రైతు మూసీ సుందరికీకరణకు మద్దతు పలకాలన్నారు. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం ఊరించిన గంధమల్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందన్నారు. ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా 1.4 టీఎంసీలతో 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావుకు నచ్చడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన గంధమల్ల రిజర్వాయర్ ను నీటితో నింపుతామన్నారు.డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కనీసం నీటి సోర్స్ గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ 1800 కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. ఎస్ఎల్బీసీలో దురదృష్టవశాత్తు ఒక ప్రమాదం జరిగిందని, జరగడం బాధాకరమన్నారు. ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడుతూ ఎస్ ఎల్ బి సి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్లంపల్లికి నీరు పెంచుతామని, గంధమల్ల కు నీటిని తీసుకువస్తావని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే ఒక రోజు వెయ్యి కోట్లకు పైగా పనులను శంకుస్థాపన చేసుకోవడం గర్వకారణం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 80% జనాభాకు సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 13 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సుమారు 11 వేల కోట్లు ఖర్చుపెట్టి దొడ్డు బియ్యం అందజేసిందని ఈ బియ్యం పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారాయని విమర్శించారు.

గొంగిడి సునీత సొంత ఊళ్లో డబుల్ బెడ్ రూమ్ లు నీటిలో ఉన్నాయి.. : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత సొంత గ్రామమైన వంగపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లో మొత్తం నీటిలోనే ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ యాదగిరి గుట్ట కు ఎన్నోసార్లు వచ్చాడని, కనీసం గుట్టకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్న సమయం నాటి నుంచి ఈ నియోజకవర్గానికి చాలా చేశానని చెప్పారు. మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటు పెట్టని హామీలను కూడా నెరవేరుస్తున్నామని, సన్నబియ్యాన్ని అందజేసి పేదల ప్రభుత్వంగా నిరూపించుకుంటున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చెప్పిందే చేస్తామని, గత ప్రభుత్వం మాదిరిగా మోసాలు చేయమని చెప్పారు.

పదేండ్ల వెనుకబాటుతనాన్ని 10 నెలల్లో తీసివేశాం : ప్రభుత్వ విప్ అయిలయ్య

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వెనకబడ్డ తెలంగాణను కాంగ్రెస్ పార్టీ 10 నెలల్లో తీసివేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఒకే రోజు ఇంతటి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం ఆలేరు చరిత్రలో నిలిచిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు. గత సీఎం గంధమల్ల ప్రాజెక్టుపై ఇక్కడి ప్రాంత ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. గంధమల్ల ప్రాజెక్టు కడతా అని చెప్పి గుంట భూమిని కూడా సేకరించలేదని విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గంధమల్ల ప్రాజెక్టు కల సహకారం అవుతుందని, ఆలేరు నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామం మునిగిపోకుండా ప్రస్తుతం ఉన్న చెరువు విస్తీర్ణం తో పాటు మరో 500 ఎకరాలు సేకరిస్తున్నామని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.గత ముఖ్యమంత్రి గ్రామాలలో పాఠశాలలను మూసివేస్తే సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకువచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. గత సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యాడని, కనీసం ఎమ్మెల్యేలను కూడా కలవలేదని, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డిని తాను ఈ తక్కువ వ్యవధిలోనే 36 సార్లు కలిసానని చెప్పారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని, ఆలేరు జనగామ పెద్ద బ్రిడ్జిని పూర్తి చేయాలని సీఎం ను కోరారు. కాళేశ్వరం 15 ప్యాకేజీలో భాగంగా 8 కిలోమీటర్లు తవ్వితే రాజపేట మండలానికి నీరు వస్తాయని, దీనిపై ఇరిగేషన్ మంత్రిని కలిసి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గత 15 సంవత్సరాలుగా మదర్ డైరీ ని పందికొక్కుల్లా తిన్నారని 70 కోట్ల నష్టానికి నెట్టారని విమర్శించారు. మదర్ డైరీ కష్టాల్లో ఉందని దానికి నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. తుర్కపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు మంజూరు చేయాలని, ఆత్మకూరు, గుండాల మండలానికి సాగునీటి కాలువల కోసం నిధులు కావాలని కోరారు.

బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి : ఎంపీ చామల

ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలు కావాలని గెలిపించుకున్న ప్రజా పాలనపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తుందని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రం గా ఉన్న తెలంగాణను మాజీ సీఎం కేసీఆర్ 8 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రంగా మార్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏకకాలంలో రుణమాఫీ ని చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని, గత సీఎం ఏనాడు ఈ రుణమాఫీ ని పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటాలని ఈ 16 నెలల్లో చేసిన పనులను ప్రజలకు వివరించి చెప్పాలని పిలుపునిచ్చారు.



# ట్రంప్‌తో మస్క్ కటీఫ్.. టెస్లాకు రూ.13 లక్షల కోట్ల నష్టం

**సెక్స్ కుంభకోణంలో నిందితుడితో ట్రంప్‌నకు సంబంధాలు.. మస్క్ సంచలన ఆరోపణలు**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టెన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆరోపించారు.**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ల మధ్య విభేదాలు తీవ్రతరమయ్యాయి. రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును టెస్లా అధినేత వ్యతిరేకించడంతో వీరి మధ్య దూరం పెరిగింది. ఈక్రమంలో ట్రంప్‌పై మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టెన్ తో ట్రంప్‌నకు సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

అతిపెద్ద బాంబు పేల్చాల్సిన సమయం ఆసన్నమైందంటూ మస్క్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. అందులో సెక్స్ కుంభకోణంలో నిందితుడైన ఎప్‌స్టెన్‌కు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లలో ట్రంప్ పేరు కూడా ఉందని ఆరోపించారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయటపెట్టలేదని విమర్శించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు.

ఈ సందర్భంగా ట్రంప్‌ను అభిశంసించాలంటూ ఒక నెటిజన్ పెట్టిన పోస్టును మస్క్ సమర్థించారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ఆ పోస్టులో ఉంది. దీన్ని మస్క్ రీ పోస్టు చేసి.. అవును అని రాసుకొచ్చారు.

కాగా.. అమెరికాలోని అతిపెద్ద సెక్స్ కుంభకోణంలో నిందితుడైన ఎప్‌స్టెన్ 2019లో హఠాత్తుగా జైల్లోనే అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతడికి క్లింటన్, ట్రంప్, ప్రిన్స్ ఆండ్రూ, మిషెల్ బ్లూమ్‌బెర్గ్ వంటి వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు కోర్టు పత్రాల్లో వెల్లడైందని ఓ వార్తాపత్రిక నివేదించింది. ఈక్రమంలో జెఫ్రీ మరణం తర్వాత కేసుకు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లను బయటపెట్టాలని కొంతమంది డిమాండ్ చేశారు. అందుకు తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ట్రంప్ గతేడాది అధ్యక్షుడిగా ఎన్నిక కాకముందు పేర్కొన్నారు. ఆ సమయంలోనే ఎప్‌స్టెన్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, అతడికి చెందిన ప్రైవేటు విమానంలో తాను తిరగలేదని స్పష్టం చేశారు.

**మస్క్ వ్యాపారాల్లో రాయితీలకు కోత**

ఇదిలాఉండగా.. రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లు విషయంలో ట్రంప్‌నకు వ్యతిరేకంగా మస్క్ తొలిసారి గళమెత్తారు. ఈక్రమంలో మస్క్ డోజ్ శాఖ బాధ్యతల నుంచి వైదొలిగారు. తన మద్దతు లేకుండా 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని టెస్లా అధినేత తాజాగా వ్యాఖ్యానించారు. దీన్ని అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. తాను ఎన్నికల్లో విజయం సాధించడానికి మస్క్ అవసరం లేదని స్పష్టంచేశారు. మస్క్ లేకుండానే పెన్సిల్వేనియాలో తాను గెలిచేవాడినన్నారు. ఈ సందర్భంగా మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని ట్రంప్ హెచ్చరించారు.

## రోజూ ప్రయాణించేది 6.50 లక్షల మంది!



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న... మెట్రో విస్తరణకు మరో అడుగు పడింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) మూడు మార్గాల డీపీఆర్‌లను వేర్వేరుగా రూపొందించగా తాజాగా వాటికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వెంటనే కేంద్రానికి పంపాలని అధికారులను ఆదేశించింది. మెట్రో రెండోదశ బీభాగంలోని మూడు మార్గాలు కలిపి 86.1 కి.మీ. పొడవున 2030 నాటికి పూర్తయితే ప్రతిరోజూ 6.50 లక్షల మంది రాకపోకలు సాగిస్తారని డీపీఆర్‌లో పేర్కొన్నారు. ఇవీ వాటి వివరాలు... కారిడార్ 10: జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ. మార్గమిది. 18 స్టేషన్లు రానున్నాయి. ఈ మార్గంలో జేబీఎస్‌న్యూ, డైమండ్ పాయింట్, బాపూజీనగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, బోయిన్‌పల్లి చెక్‌పోస్టు, డెయిరీఫాం, సుచిత్ర జంక్షన్, పైప్‌లైన్‌రోడ్, అంగడిపేట్, దూలపల్లి ఎక్స్‌రోడ్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, ఈఎంఆర్ఐ, కండ్లకోయ, ఓఆర్ఆర్ మేడ్చల్, మేడ్చల్ చెక్‌పోస్ట్, మేడ్చల్‌లో ముఖ్యమైన స్టేషన్లు వచ్చే అవకాశముంది. వ్యయం రూ.6,946 కోట్లుగా అంచనా వేశారు. ఈ మార్గం పూర్తైతే 2030 నాటికి నిత్యం 2.54 లక్షల మంది ప్రయాణిస్తారని, 2055 నాటికి ఈ సంఖ్య 5.70 లక్షలకు చేరే అవకాశముందన్నారు. కారిడార్ 11: జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట వరకు 22 కి.మీ. మార్గమిది. 14 స్టేషన్లు వస్తాయి. జేబీఎస్ న్యూ, విక్రంపురి, కార్ఖానా, తిరుమలగిరి ఎక్స్‌రోడ్, లాల్‌బజార్, లోతుకుంట, అల్వాల్, రాష్ట్రపతి నిలయం కూడలి, బొల్లారం, హకీంపేట, దేవరయంజాల్, తూంకుంట, ఓఆర్ఆర్ శామీర్‌పేట, శామీర్‌పేట ప్రాంతాల్లో స్టేషన్లు వస్తాయి.

వ్యయం రూ.5,465 కోట్లుగా అంచనా వేశారు.

2030 నాటికి నిత్యం ఈ మార్గంలో 1.92 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. 2055 నాటికి వారి సంఖ్య 3.74 లక్షలకు పెరుగుతారని పేర్కొన్నారు.

1, 2, 3 కారిడార్లు కలిపి 69.2 కి.మీ. ఇప్పటికే ఆపరేషన్‌లో ఉంది. మెట్రో 2(ఏ)లో భాగంగా 4, 5, 6, 7, 8 కారిడార్లలో 76.4 కి.మీ. ప్రతిపాదించి కేంద్రం అనుమతికి 2024 నవంబరులో పంపించారు.

కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ. మార్గమిది. తొమ్మిది స్టేషన్లు ప్రతిపాదించారు. విమానాశ్రయం నుంచి మాన్‌సాన్‌పల్లి రోడ్, ఓఆర్ఆర్ సర్వీస్ రహదారి వెంట పెద్దగోల్కొండ, తుక్కుగూడ, రావిర్యాల ఎగ్జిట్ వరకు వెళుతుంది. రావిర్యాల నుంచి ఫ్యూచర్‌సిటీ వరకు ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ రహదారి మధ్యలోంచి భూమార్గంలో 17.1 కి.మీ. ఉంటుంది. ఈ మార్గంలో ఆర్‌జీఐఏ, పెద్దగోల్కొండ, బహదూర్‌గూడ, తుక్కుగూడ, రావిర్యాల, కొంగరకలాన్, రాచలూరు, గుమ్మడవెల్లి, స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంతాల్లో స్టేషన్లను ప్రతిపాదించారు.

# దేశంలో 5 వేలు దాటిన కొవిడ్ కేసులు.. 55 మరణాలు



దేశంలో ప్రస్తుతం 5,364 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ కబురు: దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య ఐదు వేలు దాటింది. ఇప్పటివరకు కొవిడ్‌తో దేశవ్యాప్తంగా 55 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ తాజా డేటా ప్రకారం.. జూన్ 6న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 5,364లకు చేరింది. గత 24 గంటల్లో 498 కొత్త కేసులు నమోదవగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో ఇద్దరు కేరళకు చెందినవారు కాగా.. పంజాబ్, కర్ణాటకలలో ఒక్కొక్కరు ఉన్నారు. కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర వైద్య సదుపాయాలు, ఆక్సిజన్ సహా అవసరమైన వైద్య సామగ్రిని ఏర్పాటుచేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు అప్రమత్తంగా ఉంటూ.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..

డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 5,364 గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,679 కేసులు నమోదయ్యాయి. గుజరాత్‌లో 615, పశ్చిమబెంగాల్ 596, ఢిల్లీ 592, మహారాష్ట్ర 548, కర్ణాటక 451, తమిళనాడు 221, ఉత్తరప్రదేశ్ 205, రాజస్థాన్ 107, హరియాణా 78, ఆంధ్రప్రదేశ్ 62, బిహార్ 37, మధ్యప్రదేశ్ 36, ఛత్తీస్‌గఢ్ 24, ఒడిశా 23, పంజాబ్ 21, పుదుచ్చేరి, సిక్కింలలో ఒక్కో రాష్ట్రంలో 12 చొప్పున కేసులు, అస్సాం 10, గోవా, ఝార్ఖండ్ 8, జమ్మూకశ్మీర్ 7, తెలంగాణ 5, ఉత్తరాఖండ్ 3, చండీగఢ్ 2, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్‌లలో చెరో ఒకరు ఈ ఇన్ఫెక్షన్ బారినపడినట్లు తెలుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంలలో ఎటువంటి కేసులు నమోదు కాలేదు.

# బాబుకు సీఎం రేవంత్ రెడ్డి దాసోహం



ఈ కబురు: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు దాసోహమయ్యారని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన తెలంగాణ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన క్యాబినెట్ సమావేశం వలన ఎటువంటి ప్రయోజనం లేకపోగా, తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఘనంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిగా మరచిపోయిందని, రాష్టంలోని కాంగ్రెస్ నేతలు గాలి మోటార్‌పై తిరుగుతూ, గాలి మాటలు మాట్లాడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. తాము ఏదో చేస్తున్నామని చెప్పుకునేందుకు క్యాబినెట్ మీటింగ్ నిర్వహించారని, అది తీవ్ర నిరాశనే మిగిల్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని, దీనిపై క్యాబినెట్‌లో ఐదు గంటలపాటు చర్చించడం అవసరమా అని హరీష్ రావు ప్రశ్నించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను నిట్ట నిలువునా ముంచుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. సక్రమంగా పనిచేస్తున్న ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెడుతున్నదని, పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి, గ్రామాభివృద్ధికి పాటు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్ రెడ్డిని మించిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏది మాట్లాడిన అబద్ధమేనని, సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ కుమార్‌లు ఏపీ సీఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని హరీష్ రావు ఆరోపించారు.రైతులను దెబ్బతీసేలా క్రాఫ్ హాలీడేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని, 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. నీతి అయోగ్ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రధానిని ఎందుకు ప్రశ్నించలేదని హరీష్ రావు నిలదీశారు. అలాగే చంద్రబాబు ఎదురించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. గోదావరి బనకచెర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్లనున్నదని తెలిపారు. ఈ విషయంలో బీజేపీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. శ్రీశైలం రైడింగ్ పాజెక్టు పనులు నిలిపివేయాలని కోరారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి గంగమల్లకు నీటిని ఎక్కడి నుంచి తెస్తారని హరీష్ రావు ప్రశ్నించారు.

# డ్రోన్లు, క్షిపణులతో రష్యా భీకర దాడి

**ఉక్రెయిన్‌లోని ఆరు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా 407 డ్రోన్లు, 44 క్షిపణులతో భీకర దాడికి పాల్పడింది. గురువారం రాత్రి వేళ జరిగిన ఈ దాడిలో కీవ్‌లో అత్యవసరసేవల సిబ్బంది ముగ్గురు మృతి చెందారని ఉక్రెయిన్ అధికారులు శుక్రవారం వెల్లడించారు.**

కీవ్: ఉక్రెయిన్‌లోని ఆరు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా 407 డ్రోన్లు, 44 క్షిపణులతో భీకర దాడికి పాల్పడింది. గురువారం రాత్రి వేళ జరిగిన ఈ దాడిలో కీవ్‌లో అత్యవసరసేవల సిబ్బంది ముగ్గురు మృతి చెందారని ఉక్రెయిన్ అధికారులు శుక్రవారం వెల్లడించారు. వారంతా అగ్నిమాపక విభాగంలో పౌరులకు సేవలందించేవారని తెలిపారు. బాలిస్టిక్, క్రూజ్ క్షిపణులు, డ్రోన్లు, డెకాయ్‌లను దాడిలో వినియోగించినట్లు కీవ్ వాయుసేన అధికార ప్రతినిధి యురి ఇహనత్ వెల్లడించారు. 30 క్రూజ్ క్షిపణులను, 200 డ్రోన్లను నేల కూల్చామన్నారు. మరోవైపు ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు, డ్రోన్ కర్మాగారాలు, మరమ్మతు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని వాటిని నాశనం చేశామని రష్యా రక్షణశాఖ ప్రకటించింది. అలాగే మాస్కో దిశగా శుక్రవారం తెల్లవారుజామున దూసుకువచ్చిన 10 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా తెలిపింది. మాస్కో విమానాశ్రయంలో ముందుజాగ్రత్త చర్యగా గురువారం రాత్రే విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని మరో మూడు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ భవంతులు, పారిశ్రామిక కర్మాగారాలకు నష్టం కలిగించాయంది. ముగ్గురు పౌరులు గాయపడ్డారంది. మొత్తం 13 ప్రాంతాలపైకి దూసుకొచ్చిన 174 ఉక్రెయిన్ డ్రోన్లు, నల్ల సముద్రం పై మూడు నెప్ట్యూన్ క్షిపణులను నేల కూల్చామని రష్యా రక్షణ శాఖ వివరించింది.

బ్రిటిష్ కౌన్సిల్ అవాంఛిత సంస్థ : రష్యా

ఇదిలా ఉండగా బ్రిటిష్ కౌన్సిల్‌ను అవాంఛిత సంస్థగా రష్యా ప్రకటించింది. యూకే నిఘా సంస్థ ఎంఐ6కు ముసుగుగా వ్యవహరిస్తోందని అభివర్ణించింది. దేశాల సార్వభౌమత్వాలను దెబ్బతీసే కార్యక్రమాల్లో బ్రిటిష్ కౌన్సిల్‌ను ఎంఐ6 వినియోగించుకుంటోందని రష్యా విదేశీ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించింది.






# వెండి కిలో @రూ.1,04,100

**వెండి ధరలు మళ్లీ జీవనకాల గరిష్ఠాలకు పరుగులు తీశాయి. దేశ రాజధానిలో గురువారం కిలో వెండి ధర రూ.2,000 పెరిగి రూ.1,04,100ను తాకింది.**

**జీవనకాల గరిష్ఠ ధర ఇది**

**దిల్లీ:** వెండి ధరలు మళ్లీ జీవనకాల గరిష్ఠాలకు పరుగులు తీశాయి. దేశ రాజధానిలో గురువారం కిలో వెండి ధర రూ.2,000 పెరిగి రూ.1,04,100ను తాకింది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.430 పెరిగి రూ.99,690కు చేరింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాలు ఇందుకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. ఈ ఏడాది మార్చి 19న కేజీ వెండి రూ.1,03,500 వద్దకు చేరిన సంగతి తెలిసిందే.

**దీపావళికి రూ.1,14,000-1,20,000కు!**

అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర 21 డాలర్లకు పైగా పెరిగి 3,384 డాలర్లకు చేరడం వల్ల, దేశీయంగానూ ధర అధికమైంది. ఔన్సు వెండి ధర 4% పెరిగి 35.80 డాలర్లకు చేరింది. దేశీయ విపణిలో వెండి ధరలు జీవనకాల గరిష్ఠాలకు చేరాయని, బలమైన మూలాలు, అధిక పారిశ్రామిక గిరాకీ, అంతర్జాతీయ సరఫరాల్లో అవాంతరాలు వంటివి ఇందుకు కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకులు (కమొడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. దీపావళికి కేజీ వెండి రూ.1,14,0001,20,000కు చేరే అవకాశం ఉందని, అంతర్జాతీయ అనిశ్చితుల కారణంగా ఒడుదొడుకులు కొనసాగవచ్చని మెహతా ఈక్విటీస్ ఉపాధ్యక్షుడు (కమొడిటీస్) రాహుల్ కలాంత్రి వెల్లడించారు.

## ఎలాన్ మస్క్ స్టార్ లింక్ సేవలకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్






దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది.

దిల్లీ: దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్సును టెలికాం విభాగం జారీ చేసింది. దీంతో ఈ లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్ లింక్ నిలిచింది. యులెల్శాట్ వన్‌వెబ్, రిలయన్స్ జియో ఇది వరకే ఈ లైసెన్సును పొందాయి. దరఖాస్తు చేసుకున్న 15-20 రోజుల్లోనే ట్రయల్ స్పెక్ట్రమ్ మంజూరు చేస్తామని డాట్ వర్గాలు తెలిపాయి.

ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ అనుబంధ సంస్థ అయిన స్టార్‌లింక్ వివిధ దేశాల్లో ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తోంది. సుదూర భూస్థిర ఉపగ్రహాలపై ఆధారపడే సంప్రదాయ ఉపగ్రహ సేవల మాదిరిగా కాకుండా.. లియో (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాల ద్వారా స్టార్ లింక్ ఈ సేవలను అందిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలో స్టార్‌లింక్‌కు చెందిన 6,000 ఉపగ్రహాలు పరిభ్రమిస్తుంటాయి. భూమి నుంచి ఈ ఉపగ్రహాలు తక్కువ దూరంలో ఉండడం వల్ల తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సేవలను ఆస్వాదించొచ్చు. మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు స్టార్ లింక్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే 100+ దేశాల్లో ఈ సేవలు లభిస్తున్నాయి. త్వరలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది.




## ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

# వడ్డీ రేట్లు 0.50%తగ్గింపు

**కీలక వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది.**

**ముంబయి:** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్ల ను ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ సవరించింది. ఈసారి రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. తాజా తగ్గింపుతో రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటనతో కలుపుకుంటే.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రెపో రేటు ఒక శాతం వరకు తగ్గింది. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణగ్రహీతలపై వడ్డీ భారం ఇంకాస్త తగ్గనుంది. అంతేగాక, మార్కెట్‌లో ద్రవ్య లభ్యత పెరగనుంది.

ఇక, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటను 5.25శాతంగా, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటును 5.75శాతం ఉంచినట్లు గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ద్రవ్య పరపతి విధాన కమిటీ సర్దుబాటు వైఖరి నుంచి స్థిర విధానానికి మారాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**గవర్నర్ ప్రసంగంలోని కీలకాంశాలు..**

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితులు నెలకొన్నా భారత ఆర్థికవ్యవస్థ బలంగా, స్థిరంగా కొనసాగుతోంది. వేగంగా వృద్ధి చెందుతోంది. పెట్టుబడిదారులకు అపార అవకాశాలు కల్పిస్తోంది.

202526 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధి రేటు వరుసగా 6.6శాతం, 6.4శాతం ఉండొచ్చు.

ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 202526 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 4 శాతం నుంచి 3.7శాతానికి తగ్గిస్తున్నాం. బ్యాంకుల వద్ద నగదు నిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నాం. రూ.2.5లక్షల కోట్ల బ్యాంకు నిధులను విడుదల చేయనున్నాం. దీంతో బ్యాంకు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలు కల్పించినట్లవుతుంది. ఈ ఏడాది జనవరి నుంచి రూ.9.5లక్షల కోట్లు ద్రవ్యాన్ని వ్యవస్థలోకి తీసుకొచ్చాం. విదేశీ మారక నిల్వలు 691.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో మరో 11 నెలల వరకు దిగుమతులకు ఇబ్బంది ఉండదు.

ఈక్విటీల్లో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఇవి 1.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

## ఆర్‌బీఐ ప్రకటనతో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్లు..

# సెన్సెక్స్ 700 పాయింట్లు జంప్



**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు దూసుకెళ్తున్నాయి.**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ సవరించడం సూచీలను కలిసొచ్చింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ప్రకటన వెలువడటంతో మార్కెట్లు దూసుకెళ్తున్నాయి. బ్యాంక్, ఆటో, రియాల్టీ షేర్లు రాణిస్తున్నాయి. బ్యాంక్ నిఫ్టీ రికార్డు గరిష్ఠాన్ని తాకింది.

ఉదయం 11:12 గంటల సమయంలో సెన్సెక్స్ 701 పాయింట్ల లాభంతో 82,143 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 224 పాయింట్ల లాభంతో 24,975 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎటర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ, ఎంఅండ్‌ఎం షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ మాత్రమే నష్టాల్లో కదలాడుతున్నాయి.

ఆర్‌బీఐ తాజా తగ్గింపుతో రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటన ప్రకారం.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రెపో రేటు ఒక శాతం వరకు తగ్గింది. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణగ్రహీతలపై వడ్డీ భారం ఇంకాస్త తగ్గనుంది. దీంతో రియాల్టీ షేర్లు రాణిస్తున్నాయి. అంతేగాక, మార్కెట్‌లో ద్రవ్య లభ్యత పెరగనుంది.

## ఆర్‌బీఐ ఊరట.. హోమ్‌లోన్

# భారం తగ్గనుంది ఇలా..!





**ఆర్‌బీఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ రుణ వినియోగదారులకు ఈఎంఐ భారం మరింత తగ్గనుంది. అదెలాగంటే..?**

నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పింది. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి మరింత ఊరట కల్పించింది. ఆర్‌బీఐ ఇలా రెపోరేటును సవరించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మొత్తంగా ఇప్పటివరకు ఒక శాతం వరకు వడ్డీరేటును తగ్గించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.

ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు.

ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. వడ్డీ రేట్లు 0.50% తగ్గింపు

**ఈఎంఐ ఎంత తగ్గనుందంటే..?**

ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది.

**కాలవ్యవధి మార్చుకుంటే..**

ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది.

ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటుంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.





# కుమారుడి పెళ్లి ఫోటోలు షేర్ చేసిన నాగార్జున

టాలీవుడ్ నటుడు అఖిల్ అక్కినేని శుక్రవారం తెల్లవారుజామున వివాహబంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో కలిసి ఏడడుగులు వేశారు. ఇదే విషయాన్ని చెబుతూ తాజాగా నాగార్జున ఒక పోస్ట్ షేర్ చేశారు. అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వేడుకలో చిరంజీవి, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. ఆ సమయంలో సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.

అఖిల్ వివాహ వేడుక ఫొటోలను అభిమానులతో నాగార్జున పంచుకున్నారు. తన ఆనందాన్ని ఇలా చెప్పుకొచ్చారు. 'మా ప్రియమైన కుమారుడు తనకు ఇష్టమైన జైనాబ్‌ను మా ఇంట్లో (తెల్లవారుజామున 3:35 గంటలకు) వివాహం చేసుకున్నాడు. అమలతో పాటు నేను ఎంతో ఆనందంగా ఈ విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. ఈ ప్రదేశం మా హృదయాలకు ఎంతో దగ్గరైంది. ఇక్కడ వారు కలిసి కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. మేము మీ ఆశీర్వాదాలను కోరుకుంటున్నాము. ప్రేమ, కృతజ్ఞతతో అంటూ..' నాగార్జున పోస్ట్ చేశారు.

అఖిల్ సతీమణి జైనబ్ రవ్జీ హైదరాబాద్‌కు చెందిన అమ్మాయినే.. అయితే, ముంబయిలో స్థిరపడింది. ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ ప్రముఖ వ్యాపారవేత్త. రెండేళ్ల క్రితం ఒక ఫంక్షన్‌లో అఖిల్‌జైనబ్ కలుసుకున్నారని తెలుస్తోంది. అలా వీళ్లిద్దరి మధ్య చిగురించిన స్నేహం క్రమంగా ప్రేమగా మారింది.

# ప్రియదర్శి కొత్త మూవీ.. మ్యాడ్‌నెస్ ఇప్పుడే మొదలైంది



హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నీలిరంగు ముసుగుల వెనక ఓ గ్యాంగ్ అందర్నీ నవ్వించేందుకు రెడీగా ఉంది. అంతేకాదు, ఈ పోస్టర్‌లో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. ఉండటం విశేషం. హాలీవుడ్ హీరోతో పనిచేసిన సెన్సేషనల్ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక.. ఇటీవల 'మిషన్ ఇంపాజిబుల్ - ది ఫైనల్ రెకనింగ్' కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు మిత్రమండలి చిత్రంతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తోంది. విజయేందర్ ఎస్ నూతన దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. బన్నీ వాసు తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై 'మిత్ర మండలి' చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. మ్యాడ్‌నెస్ మొదలైంది ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో మ్యాడ్ నెస్ ఇప్పుడే మొదలైందని చెప్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



# మొన్న 'స్పిరిట్'.. ఇప్పుడు 'కల్కి' సీక్వెల్? భారీ ప్రాజెక్టులు మిస్!

స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె పేరు కొన్నాళ్లుగా మార్మోగిపోతోంది. టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో అడ్డంగా వాదించడంతో ఆమెను ప్రభాస్ 'స్పిరిట్' నుంచి తీసేశారు. అత్యధిక రెమ్యునరేషన్ వంటి డిమాండ్లకు తలొగ్గినప్పటికీ వరుస డిమాండ్లు చేస్తుండటంతో సందీప్‌రెడ్డికి విసుగొచ్చింది. పైగా ఈ మధ్యే తల్లయ్యాను కాబట్టి.. రోజులో ఎనిమిది గంటలే షూటింగ్‌లో పాల్గొంటానని, సినిమా లాభాల్లో వాటా ఇవ్వాలని అనడంతో డైరెక్టర్‌కు కోపమొచ్చి ఆమెను తీసేశాడు.

**డిమాండ్లపై వెనక్కు తగ్గని దీపిక?**

దీపికా స్థానంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రి ని తీసుకున్నాడు. ఆ సమయంలో దీపిక కథ లీక్ చేసిందంటూనే పరోక్షంగా తనపై విమర్శలు గుప్పించాడు వంగా. ఇదిలా ఉంటే తాజాగా కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా పని గంటల గురించి, పారితోషికం గురించి డిమాండ్ చేసిందట! దీంతో ఆమె పాత్ర నిడివి తగ్గించాలని లేదా తనను తీసేసి ఆమె స్థానంలో త్రిప్తిని తీసుకోవాలని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మీదునియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. మరి ఇందులో ఎంతవరకు నిజముందన్నది తెలియాల్సి ఉంది.

**బ్లాక్‌బస్టర్ కల్కి**

స్పిరిట్, కల్కి 2898 ఏడీ సీక్వెల్.. ఇవి రెండూ ప్రభాస్ పాన్ ఇండియా సినిమాలే! ఈ రెండిట్లోనూ త్రిప్తికి నటించే ఛాన్స్ వచ్చిందంటే మాత్రం తన క్రేజ్ రెట్టింపు కావడం ఖాయం. కాగా కల్కి 2898 ఏడీ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, దిశా పటానీ, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషించారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు రాశాడు. సంతోష్‌నారాయణన్ సంగీతం అందించాడు. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వినిదత్ నిర్మించాడు. గతేడాది జూన్‌లో విడుదలైన ఈ చిత్రం వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

అనుమతి లేకుండా ఫొటోలు తీసేందుకు అత్యుత్సాహం ప్రదర్శించిన పలువురు ఫొటోగ్రాఫర్లపై నటుడు రానా ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన తాజాగా క్లారిటీ ఇచ్చారు.

హైదరాబాద్: ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో తనని ఫొటోలు తీసేందుకు యత్నించిన పలువురు ఫొటోగ్రాఫర్లపై నటుడు రానా అసహనం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు. తనకు ఇలాంటివి నచ్చవని తెలిపారు. ఇలాంటి కల్చర్ టాలీవుడ్‌లో లేదని తాజాగా ఓ మీడియాతో ఆయన చెప్పారు.

**రోడ్డు ప్రమాదం.. 'దసరా' నటుడికి గాయాలు**

''ఇలాంటివి నాకు పెద్దగా నచ్చవు. నాకంటూ ఒక పర్సనల్ టైమ్ ఉంటుంది. ఆ సమయంలో ఇలాంటివి ప్రోత్సహించను. ఫొటోలు తీయమని వాళ్లను పిలవను. ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో ఇప్పటికే చెప్పాను. నేను ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారు. ఇది ఒకింత ఇబ్బందికరంగా అనిపిస్తుంది. ఇటీవల ఎయిర్‌పోర్ట్‌లో చాలామంది నా చుట్టూ చేరి ఫొటోలు తీయాలని చూశారు. వారిని తప్పించుకునే క్రమంలో నా ఫోన్‌ను చేజార్చుకున్నా. మిమ్మల్ని ఎవరైతే పిలిపించుకుంటారో వారిని ఫొటోలు తీసి కంటెంట్ క్రియేట్ చేసుకోండి. ఫొటోలపై ఆసక్తి చూపించేవారిని తీయండి తప్పులేదు'' అని ఆయన వివరించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో నటీనటుల వ్యక్తిగత గోప్యతకు ఫొటోగ్రాఫర్లు భంగం కలిగించరని చెప్పారు.

**అసలేం జరిగిందంటే:**

ముంబయి ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వస్తోన్న రానాను ఫొటోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్లు ప్రయత్నించగా.. తనకు ఆసక్తి లేదని, ఫొటోలు తీయొద్దని ఆయన సున్నితంగా చెప్పారు. రానా నో చెప్పినప్పటికీ పలువురు ఫొటోగ్రాఫర్లు ఆయన్ని వదల్లేదు. ఫొటోలకు పోజులివ్వమని కోరుతూ ఆయన వెంట పడ్డారు. వారిని తప్పించుకుని కారు ఎక్కే క్రమంలో ఎదురుగా వస్తోన్న మహిళ ఢీకొనడంతో ఆయన ఫోన్ ఒక్కసారిగా చేయి జారి కిందపడి పోయింది. దీంతో ఆగ్రహానికి గురైన ఆయన వెంటనే వెనక్కి వెళ్లి ఫొటోగ్రాఫర్‌తో మాట్లాడారు. నో చెప్పినా ఇలా వెంటపడటం కరెక్ట్ కాదని వారికి చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 'రానా నాయుడు 2' ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ముంబయి వెళ్లినట్లు సమాచారం. జూన్ 13 నుంచి ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.




# ఫొటోగ్రాఫర్లపై ఆగ్రహం.. వైరల్ వీడియోపై రానా క్లారిటీ

# హడావిడి లేదు.. సమంత పోస్ట్ వైరల్

హీరోయిన్ సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. చేతిలో సినిమాలు ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఆమె ఎప్పుడూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగతం లేదా సినిమాలు, వర్కౌట్స్, ఆరోగ్య సూత్రాలు... ఇలా ఏదో ఒక విషయాన్ని షేర్ చేస్తూ తన అభిమానులతో టచ్‌లో ఉంటారు. ప్రస్తుతం ఆమె అబుదాబీలో ఉన్నారు. అక్కడ హ్యాపీగా... జాలీగా ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు సమంత.

"ఇక్కడ ఏమీ లేదు... సౌండ్ లేదు... హడావిడి లేదు... చక్కని స్పేస్ ఉంది" అంటూ వెకేషన్‌లో భాగంగా అబు దాబీలో సంతోషంగా ఉన్న అక్కడి ఫొటోలను ఆమె షేర్ చేయగా, వైరల్‌గా మారాయి. దుబాయ్‌లో జరిగిన ఓ జ్యువెలరీ బ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్న సమంత అనంతరం అక్కడి అందాలను చూస్తూ సందడి చేస్తున్నారు.

ఇక సమంత కెరీర్ విషయానికొస్తే... విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'ఖుషి' (2023) సినిమా తర్వాత మరో తెలుగు చిత్రంలో నటించలేదు సమంత. అయితే తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌పై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' మే 9న విడుదలైంది. ఈ చిత్రంలో అతిథి పాత్రలో మెరిశారు. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్‌తో పాటు 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తున్నారు సమంత.





## మా నాన్నకు టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టం: రోహిత్ శర్మ

**తన తండ్రికి వన్డే క్రికెట్ కంటే కూడా టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టమని రోహిత్ శర్మ అన్నాడు**

రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు ముందు అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. నిజానికి బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత రోహిత్ అత్యుత్తమ ఫామ్‌లో లేకపోయినా టెస్ట్ క్రికెట్ కొనసాగించాలనుకున్నాడు! అందుకే బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీ ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. కానీ ఉన్నట్టుండి సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. హిట్‌మ్యాన్ చేసిన ఈ ప్రకటన కేవలం అభిమానులనే కాకుండా, తన తండ్రిని కూడా బాధ పెట్టింది! ఛతేశ్వర్ పుజారా భార్య పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ క్రికెటర్స్ వైఫ్' అనే పుస్తక ఆవిష్కరణ ముంబయి వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మాటామంతీలో రోహిత్.. తన తండ్రి టెస్ట్ క్రికెట్‌ను ఎంతగా ఆరాధిస్తాడో వెల్లడించాడు. తాను టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడాన్ని ఆయన పూర్తిగా అంగీకరించలేదని వివరించాడు.

'మా నాన్న.. ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. మా కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. ఆయనకు టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసిన రోజు నాకు ఇప్పటికీ గుర్తుంది. అప్పుడు మా నాన్న నుంచి నాకు పెద్దగా ప్రశంసలు రాలేదు. కానీ నేను టెస్ట్ క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసినప్పుడు కూడా ఆయన ఆ రన్స్ గురించి నాతో వివరంగా మాట్లాడేవారు. టెస్ట్ క్రికెట్‌పై ఆయనకున్న ప్రేమే ఇందుకు నిదర్శనం. అందుకే నేను సుదీర్ఘ ఫార్మాట్‌కు రైటైర్మెంట్ ప్రకటిస్తే మొదట ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన కూడా నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ వివరించాడు.

## మేం అనుకున్నట్టుగా జరగలేదు.. కానీ!: ప్రీతిజింటా ఎమోషనల్

**2025: ఐపీఎల్ సీజన్ ప్రయాణం అద్భుతంగా జరిగిందంటూ ప్రీతిజింటా ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు.**



ఎలాంటి అంచనాలు లేకుండా ఈ ఐపీఎల్ సీజన్ 2025 లో అడుగుపెట్టిన పంజాబ్ కింగ్స్ అద్భుతంగా రాణించింది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ టేబుల్ టాపర్‌గానూ నిలిచింది. కానీ ఫైనల్‌లో తృటిలో కప్‌ను చేజార్చుకుంది. అయితేనేం ఆ జట్టును తక్కువ చేయలేం. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ జట్టు సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఎమోషనల్ పోస్టు పెట్టారు. తాజా ఐపీఎల్ సీజన్ మేం అనుకున్నట్లుగా ముగియలేదు కానీ.. ఈ ప్రయాణం మాత్రం సూపర్ అంటూ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.

"మా యువ జట్టు పోరాటం, ధైర్యం ఎంతో నచ్చింది. ఈ ప్రయాణం మేం అనుకున్నట్టు జరగనప్పటికీ.. అద్భుతంగా ఉంది. ఎంతో స్ఫూర్తినిచ్చింది. మా కెప్టెన్ జట్టును నడిపించిన తీరు.. ఈ ఐపీఎల్ అన్‌క్యాప్‌డ్ ఆటగాళ్ల ప్రదర్శన గొప్పగా ఉంది. ఈ ఏడాది కూడా ఎంతో ప్రత్యేకం. గాయాలు, ఇతర కారణాలతో కీలక ఆటగాళ్లను కోల్పోయాం. టోర్నమెంట్‌లో విరామం.. స్వరాష్ట్రంలో జరగాల్సిన మ్యాచ్‌లు ఇతర రాష్ట్రాలకు మారడం వంటి పరిస్థితుల్లో కూడా రికార్డులు బద్దలుకొట్టాం. దశాబ్దం తర్వాత పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచాం. ఎంతో ఉత్సుకతతో నిండిన ఫైనల్‌లో చివరివరకు పోరాడాం. మా వాళ్లు కప్పును ఇంటికి తీసుకెళ్లలేకపోవచ్చు కానీ.. వారు మా అందరి హృదయాలను గెల్చుకున్నారు. ఈ టోర్నమెంట్ అంతటా గొప్ప ప్రదర్శన చేసిన పంజాబ్ కింగ్స్‌లోని ప్రతి క్రీడాకారుడిని చూసి గర్విస్తున్నా. ఈ సందర్భంగా మా బృందంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా" అని ఇన్‌స్టా పోస్టులో పేర్కొన్నారు. దీనిపై నెటిజన్లు స్పందించారు. ఈ పోస్టు చూస్తుంటే కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయని, 2026 కోసం వేచి చూస్తున్నామంటూ కామెంట్లు పెడుతున్నారు. 18ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. ఐపీఎల్ తొలి టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముద్దాడిన విషయం తెలిసిందే.

## ఇంగ్లాండ్‌లో తెందుల్కర్, అండర్సన్ ట్రోఫీ





ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్టు సిరీస్ విజేతకు ఇచ్చే ట్రోఫీకి తెందుల్కర్‌అండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. ట్రోఫీని త్వరలోనే ఆవిష్కరిస్తారని సమాచారం. ఇంతకుముందు ఈ రెండు జట్లు ఇంగ్లాండ్‌లో పటౌడీ ట్రోఫీ కోసం టెస్టు సిరీస్ ఆడేవి.

లండన్: ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్టు సిరీస్ విజేతకు ఇచ్చే ట్రోఫీకి తెందుల్కర్‌అండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. ట్రోఫీని త్వరలోనే ఆవిష్కరిస్తారని సమాచారం. ఇంతకుముందు ఈ రెండు జట్లు ఇంగ్లాండ్‌లో పటౌడీ ట్రోఫీ కోసం టెస్టు సిరీస్ ఆడేవి. భారత మాజీ కెప్టెన్లు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, అతడి కుమారుడు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ట్రోఫీకి ఆ పేరు పెట్టారు. అయితే ఆ పేరును రిటైర్ చేయాలని భావిస్తున్నట్లు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మార్చిలో పటౌడీ కుటుంబానికి లేఖ రాసింది. ఇప్పుడిక దిగ్గజ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, జేమ్స్ అండర్సన్‌ల పేరుతో ట్రోఫీ ఇస్తారు.



## కరుణ్‌నాయర్ అనుభవం టీమ్‌ఇండియాకు ఉపయోగం: గౌతమ్ గంభీర్



## అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన పీయూష్ చావ్లా

సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి శుక్రవారం రిటైర్మెంట్ ప్రకటించాడు.

భారత సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి శుక్రవారం రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన వీడ్కోలు విషయాన్ని ప్రకటిస్తూ పోస్ట్ చేశాడు. తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాడు.

36ఏళ్ల పీయూష్ చావ్లా 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యుడు. అతడు భారత్ తరఫున మూడు టెస్ట్ మ్యాచ్‌లు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. వన్డేల్లో 4/23 అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కనప్పటికీ దేశవాళీలు, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా తనదైన ముద్ర వేశాడు. ఇప్పటివరకు 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అతడు దేశవాళీల్లో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.



**దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించి, చాలా సంవత్సరాల తర్వాత టీమ్‌ఇండియాలోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్‌ను ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసించాడు. ఇంగ్లండ్ టూర్‌లో కరుణ్ అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశాడు.**

దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించి, చాలా సంవత్సరాల తర్వాత టీమ్‌ఇండియాలోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్‌ను ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసించాడు. ఇంగ్లండ్ టూర్‌లో కరుణ్ అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తంచేశాడు. భారత్, ఇంగ్లండ్ టూర్‌కు బయలుదేరనున్న నేపథ్యంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో గౌతమ్ గంభీర్ మాట్లాడారు. కరుణ్ నాయర్ ఇంతకుముందు చివరిసారిగా 2017లో టీమ్‌ఇండియా తరఫున అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ ఆడాడు. దేశవాళీల్లో రాణించడంతో అతన్ని ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనకు సెలక్టర్లు ఎంపిక చేశారు. ఇందులోభాగంగా ఇటీవల ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఈ సీనియర్ బ్యాటర్ డబుల్ సెంచరీ సాధించాడు.

**'తలుపులు తెరిచే ఉంటాయి'**

'కరుణ్ నాయర్ అనుభవం టీమ్‌ఇండియాకు ఎంతో మేలు చేస్తుంది. అతడు ఇంతకుముందు ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడాడు. అక్కడి పరిస్థితుల మీద కరుణ్‌కు అవగాహన ఉంది. అందుకే ఈ టూర్‌లో అతడు కీలకం కానున్నాడు. నేను యువ క్రికెటర్లకు ఒకటే చెబుతున్నా.. మీరు మీ అత్యున్నత ప్రదర్శన ఇస్తున్నన్ని రోజులు మీకోసం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. మేం కేవలం ఒకటి, రెండు టెస్టు మ్యాచ్‌ల్లో ప్రదర్శన చూసి వారి మీద ఓ అభిప్రాయానికి రాము. నిలకడగా పరుగులు సాధిస్తేనే, అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించగలరు' అని గౌతమ్ గంభీర్ అన్నాడు.

**దేశవాళీల్లో కరుణ్ ప్రదర్శన ఇదీ..**

రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున కరుణ్‌నాయర్ ఈ సీజన్‌లో దుమ్ము రేపాడు. 53.93 యావరేజ్‌తో తొమ్మిది మ్యాచుల్లో 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలున్నాయి. ఫైనల్‌లో 135 పరుగులు చేసి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

విజయ్ హజారే ట్రోఫీలోనూ కరుణ్ నాయర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొమ్మిది మ్యాచ్‌లు, ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 389.50 యావరేజ్, 124.04 స్ట్రైక్‌రేట్‌తో 779 పరుగులు చేశాడు. ఇందులో అయిదు శతకాలు, ఒక అర్ధ శతకం ఉంది. 163* అత్యధిక స్కోరు.

అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (టీ20)లో 42.50 యావరేజ్, 177.08 స్ట్రైక్ రేట్‌తో ఆరు ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ శతకాలున్నాయి. 77* అత్యధిక స్కోరు. ఈ ప్రదర్శనల ఆధారంగానే దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత కరుణ్ నాయర్ తిరిగి భారత టెస్టు జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. దీన్ని సుస్థిరం చేసుకోవడమే ప్రస్తుతం అతడి ముందున్న కర్తవ్యం!